కరీంనగర్ సూర్య
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల
శనివారం 30 సెప్టెంబర్ 2023 8 పేజీలు

## మిలాద్ ఉన్ నబి ర్యాలీలో పాల్గొన్న మంత్రి

సూర్య కరీంనగర్ ప్రతినిధి



2 లో...

# కాంగ్రెస్ పార్టీలో తెరపైకి కొత్త పంచాయితీ

- బిసిల డిమాండ్ ఒడవక ముందే ఎస్సిల కొత్త డిమాండ్
- ఎస్సి నియోజకవర్గాల్లో మాదిగ ఓటర్లు అధికం
- విశ్లేషణ ప్రకారం మాదిగలకే టికెట్ ఇవ్వాలని డిమాండ్

సూర్య, చొప్పదండి

రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి కొంత అనుకూల పరిస్థితి ఉందని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో కొత్త కొత్త డిమాండ్‌లు తెర మీదకు తీసుకువస్తున్నారు ఆ పార్టీ నేతలు గతంలో గ్రూపులు, వర్గాలుగా విడిపోయి తమ వారికే టికెట్ ఇవ్వాలంటూ తమ వర్గం నేతలు, హైకమాండ్ చుట్టూ ప్రదక్షిణలు రాజకీయాలు నెరిపేవారు. ఇది కాంగ్రెస్ పార్టీలో ఆనవాయితీగా ఉండేది గతంలో అయితే ప్రస్తుత రాజకీయ పరిస్థితులు మారిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలోనూ కొంత మార్పు కనిపిస్తోంది. ఇష్టా రీతిన కాకుండా సర్వేలు నిర్వహించి సర్వే ప్రకారం గెలుపు గుర్రాలకే టికెట్ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించింది.ఆ దిశగా పార్టీ హైకమాండ్ కసరత్తులు సైతం ప్రారంభించగా బిసి వర్గానికి అన్యాయం జరుగుతుందంటూ కాంగ్రెస్ బిసి వర్గం నేతలు తెర పైకి కొత్త



(మిగతా 2లో)

## మంత్రి కెటిఆర్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

### ధర్మపురిలో పర్యటించిన మంత్రి ఈశ్వర్

సూర్య ధర్మపురి

జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణ కేంద్రంలో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ శుక్రవారం పర్యటించారు. అక్టోబర్ 3న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ధర్మపురిలో పర్యటించనున్న నేపథ్యంలో మంత్రి ఈశ్వర్, జిల్లా కలెక్టర్ యాస్మన్ బాషా, ఎస్పీ ఎగ్గడి భాస్కర్ లు శుక్రవారం మాతా శిశు కేంద్రం, ఫైలాన్, హెలిప్యాడ్ కళాశాల మైదానాన్ని సందర్శించి పనులను పరిశీలించారు. ధర్మపురిలో నూతనంగా నిర్మాణం అవుతున్న ఫైలాన్, బహిరంగ సభాస్థలి, కావాల్సిన ఏర్పాట్లు, మాతా శిశు ఆసుపత్రి భవనం ప్రారంభోత్సవాల్లో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై కలెక్టర్, ఎస్పీ లకు దిశానిర్దేశం

(మిగతా 2లో)



## గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

- అంతర్గత రహదారులకు మహర్దశ
- గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభించిన చీఫ్ విప్ భాను ప్రసాదరావు, ఎమ్మెల్యే దాసరి

సూర్య కాల్వ శ్రీరాంపూర్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక గడిచిన 9 ఏళ్లలో గ్రామాల్లో మౌళిక వసతులు కల్పిస్తూ గ్రామాల అభివృద్దే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా కృషి చేస్తున్నారని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు, పెద్దపెల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి లు పేర్కొన్నారు. శుక్రవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రం లో రూ 23.5 లక్షల తో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని, మల్యాలలో రూ 26 లక్షల నిధులతో నిర్మాణం చేసిన నూతన గ్రామపంచాయతీ భవనాలను వారు ప్రారంభించారు, ఈ సందర్భంగా గ్రామాలకు మొదటి సారిగా వచ్చిన చీఫ్ విప్ భాను ప్రసాద్ రావును, అదేవిధంగా ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి లను గ్రామల సర్పంచ్‌లు లంక రాజేశ్వరి సదయ్య, ఆడెపు శ్రీదేవి రాజుల ఆధ్వర్యంలో పంచాయతీ పాలకవర్గం, స్థానిక టిఆర్ఎస్ నాయకులు పుష్పగుచ్చం అందించి





(మిగతా 2లో)

## పాత కక్షల నేపథ్యంలో కత్తితో దాడి

### - పరిస్థితి విషమం - గణపతి శోభా యాత్రలో ఘటన

సూర్య జగిత్యాల

జగిత్యాల జిల్లా కేంద్రంలోని పోచమ్మ వాడ హనుమాన్ గణేష్ శోభా యాత్రలో గురువారం అర్ధ రాత్రి సంబు రాజుపై పాత కక్షలు మనసులో పెట్టుకొని కత్తితో దాడి చేశారు. మూడు సార్లు కత్తితో పొడిచే ప్రయత్నం చేయగా రెండు సార్లు మిస్ అయ్యి మూడో సారి కత్తి కడుపులో దిగి తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు హుటాహుటిన చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా మారిందని వైద్యులు తెలిపారు.



# వార్డు సభ్యుని ప్రోటోకాల్‌పై వివాదం నిరసన

## -గ్రామపంచాయతీ కార్యాలయ ప్రారంభోత్సవంలో రసాభాస-ఎంపీడీవో ఆఫీసులో ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భావన ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్పు భాను ప్రసాద్ రావు ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి రాను ఉండడంతో అధికారులు ఏర్పాట్లు చేశారు. కాగా నూతన గ్రామపంచాయతీ కార్యాలయ ప్రారంభోత్సవంలో వార్డు సభ్యుని ప్రోటోకాల్ పై కాంగ్రెస్ నాయకుల నిరసన తెలిపారు, ప్రోటోకాల్ పాటించకపోవడంపై అధికారులకు, కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. వివాదానికి దిగిన కాంగ్రెస్ నాయకులతో కొద్దిసేపు పోలీసుల, కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. ఎట్టకేలకు సర్పంచ్ భర్త సారి చెప్పడంతో సమస్య సద్దుమణిగింది. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో బి అర్ ఎస్ పార్టీ మీటింగ్ ఏర్పాటు పై కాంగ్రెస్ శ్రేణులు



మండిపడ్డారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ విప్ భాను ప్రసాద్‌రావు ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి రానుండడంతో అధికారులు పార్టీ మీటింగ్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేశారు. ప్రభుత్వ పాఠశాల కొనసాగుతున్న సమయంలో ఎలా నిర్వహిస్తారంటూ స్థానికులు, కాంగ్రెస్ శ్రేణులు బీ అర్ ఎస్ నాయకుల పై మండిపడ్డారు. స్కూల్ కొనసాగే సమయంలో ఎవరు పర్మిషన్ ఇచ్చారని ప్రశ్నించారు. విద్యార్థులకు ఇబ్బందిగా ఉంటుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సభ ప్రాంగణంలో, స్కూల్ ఆవరణలో బి అర్ ఎస్ నాయకులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. స్కూల్ ఆవరణలో పార్టీ శ్రేణులకు భోజనం కోసం అక్కడే వంట ఏర్పాటు చేశారు. దీనిపై కాంగ్రెస్ శ్రేణులు ఆందోళన చేయడంతో స్థానిక సర్పంచ్ భర్త సర్ది చెప్పడంతో కాంగ్రెస్ శ్రేణులు శాంతించారు. వెంటనే ఆవరణలో ఉన్న ఫ్లెక్సీలను తొలగించాలని డిమాండ్ చేశారు. దీనిపై స్థానిక ఎంపీడీవో రామ్మోహన్ చారికి ఫిర్యాదు చేసినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. గ్రామపంచాయతీ కార్యదర్శి పై, పాఠశాల హెచ్ఎంపై చర్యలు తీసుకొని యెడల జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని వారు మీడియాతో తెలిపారు.




## కేటీఆర్ బహిరంగ సభ విజయవంతం చేయాలి

### -ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి -పలు అభివృద్ధి పనులు ప్రారంభం

**సూర్య-పెద్దపల్లి ప్రతినిధి**



రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తో అక్టోబర్ 1 న పెద్దపెల్లి జూనియర్ కళాశాల మైదానంలో జరిగే బహిరంగ సభను బిఆర్ఎస్ శ్రేణులు నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పెద్ద పెల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. పెద్దపల్లి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా 86.77 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు తెలిపారు. 25 కోట్ల రూపాయల టియుఎఫ్ఐడిసి నిధుల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, 50 లక్షల రూపాయల పట్టణ ప్రగతి నిధులతో నిర్మించిన, నిర్మించనున్న జంక్షన్ లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనునన్నారు. 19.80 కోట్ల రూపాయలతో పెద్దపల్లి నుండి జూలపల్లి వరకు కాచాపూర్ మీదుగా నిర్మించే రోడ్డు పనులను , 36 కోట్ల రూపాయలతో పెద్దపెల్లి వయా కొలనూరు ఓదెల వరకు నిర్మించే రోడ్డు పనులను, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభోత్సవం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బండారి స్రవంతి శ్రీనివాస్ సింగిల్ విండో చైర్మన్ మాదిరెడ్డి నరసింహారెడ్డి ,పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తపాలాశాఖ మేరీ మాటి మేరీ దేశ్ కార్యక్రమం

**సూర్య- పెద్దపల్లి రూరల్**



మండలంలోని చందపల్లి గ్రామంలో, తురకల మద్దికుంట గ్రామంలో మేరా మిట్టి మేరా దేశ్ అనే కార్యక్రమాన్ని తపాల శాఖ ఆధ్వ ర్యంలో స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో నిర్వహిస్తూ ఆయా గ్రామాల్లోని మట్టిని సేకరించారు. ఈ విధంగా సేకరించిన మట్టిని న్యూ ఢిల్లీలో గల పీఎంఓ ఆఫీస్ కి పంపించడం జరుగుతుంది .ఇలా సేకరించిన మట్టితో ఢిల్లీలో స్వాతంత్ర సమరయోధుల అమరవీరుల స్థూపం నిర్మించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశమని పెద్దపల్లి డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ పసునూరి ప్రభాకర్ పేర్కొన్నారు. దేశ రక్షణ కోసం ప్రాణ త్యాగం చేసిన వారిని స్మరించుకుంటున్నారని తెలిపారు . ఈ కార్యక్రమంలో తపాలా శాఖ ఏ ఎస్ పి సునీల్ , తపాలా శాఖ ఇన్స్పెక్టర్లు ఏ మోహన్ ,ఏ నరేష్, పెద్దపల్లి పోస్ట్మాస్టర్ శ్రీ జి రాజు, సబ్ ఆఫీస్ పరిధిలోని బీపీఎంలు, ఏబీపీఎంలు, ఎంఓ లు పాల్గొన్నారు.

## 100 కిలోమీటర్లు దాటిన పుట్ట మధు ప్రజా ఆశీర్వాద పాదయాత్ర

**సూర్య ముత్తారం**



సోమవారం రోజున మంథని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా ఆశీర్వాద పాదయాత్ర ముత్తారం మండల కేంద్రం నుండి తాడిచర్ల, కాటారం, మహాముత్తారం, పలిమేల మండలం సర్వేయిపేట గ్రామంలో ప్రజా ఆశీర్వాద పాదయాత్రకు 100 కిలోమీటర్లు పూర్తయినా సందర్భంగా పుట్ట మధును ఘనంగా సన్మానించిన ముత్తారం మండల బీఆర్ఎస్ నాయకులు ఎంపీపీ జక్కుల ముత్తయ్య పటేల్, జడ్పిటిసి చెల్కల స్వర్ణలత అశోక్ కుమార్ యాదవ్, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు నూనె కుమార్, ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు అల్లం తిరుపతి, ఎంపీటీసీలు బియ్యని శ్యామల సదానందం, ఒద్ది తిరుమల తిరుపతి, సర్పంచులు మేడగోని సతీష్, నెత్తెట్ల మహేందర్ యాదవ్, వేల్పూరి సంపత్ రావు, గాధం స్రవంతి శ్రీనివాస్, ఉప సర్పంచ్ తాత స్వప్న బాలయ్య, నాయకులు రవి, నవీన్ తదితరులు ఉన్నారు.

## పెద్దపల్లిలో మిలాద్ ఉన్ నబి భారీ ర్యాలీ

**సూర్య-పెద్దపల్లి టౌన్**



మహమ్మద్ ప్రవక్త జన్మదినం అయిన మిలాద్ ఉన్ నబి పర్వదినాన్ని పురస్కరించుకొని పెద్దపల్లిలో ముస్లిం సోదరులు భారీ ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జామా మజీద్ వద్ద ప్రారంభమైన ర్యాలీ జండా చౌరస్తా, కమాన్, ప్రగతి నగర్ అమర్ నగర్ ల మీదుగా సాగింది. ముస్లిం సోదరులకు పెద్దపల్లి మున్సిపల్ చైర్పర్సన్ డా. దాసరి మమతా, ట్రినిటి విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డితో పాటు పలువురు మిలాద్ ఉన్ నబి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పెరిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ కు సన్మానం

**సూర్య మంథని రూరల్**



పెరిక కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా పెద్దపల్లి జిల్లా మంథనికి చెందిన దుమ్మని లక్ష్మణ్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ శుక్రవారం శాలువాతో సత్కరించారు. మంథని సహకార సంఘం కార్యాలయంలో దుమ్మని లక్ష్మణ్ కు పూల మాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. పెరిక కులస్తుల అభివృద్ధి దుమ్మని లక్ష్మణ్ తోనే సాధ్యమవుతుదని ఈ సందర్భంగా అన్నారు. ఈ సమావేశంలో సంఘ ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు మాచీడి రాజుగౌడ్, ఆకుల రాజబాపు, పెద్దిరాజు ప్రభాకర్, రావికంటి సతీష్ కుమార్, సిరిమూర్తి ఓదెలు, గడ్డం పోచం, లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మీ-మొండయ్య, ఉడుత మాధవి- పర్వతాల్ యాదవ్, దేవళ్ల విజయ్ కుమార్, గొబ్బూరి వంశీ, జంజర్ల లింగయ్య, నాయకులు ఊదరి లచ్చయ్య, పిఎసిఎస్ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## 10 మండలాలు... 288 పోలింగ్ కేంద్రాలు

### - మంథని ఆర్డీవో హనుమ నాయక్

**సూర్య, సెంటినరీ కాలనీ**



మంథని నియోజకవర్గంలో 10 మండలాలలో 288 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని మంథని ఆర్డీవో వి.హనుమ నాయక్ తెలిపారు. మంథని నియోజ కవర్గంలో కమాన్ పూర్, రామగిరి, ముత్తారం,మంథని, మల్హార్, కాటారం, మహా ముత్తారం, మహాదేవపూర్, పలిమెల, పాలకుర్తి మండలాలలో పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. 2.22 లక్షల ఓటర్లు ఉండగా, నూతనంగా సుమారు 6 వేల వరకు ఓటర్లు నమోదు చేసుకున్నారని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో విద్యుత్, తాగునీరు, ఫర్నిచర్, ఇతర సౌకర్యాలు కల్పించామని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో 2 వీల్ చైర్లు ఉంచామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఆరుగురు ఎన్నికల సిబ్బంది ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. ఎన్నికల అధికారులు నియమాలు యధావిధిగా పాటిస్తామని తెలిపారు. పోలింగ్ కేంద్రంలో ఆరోగ్య సిబ్బంది, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులను నియమిస్తామని తెలిపారు.

## ఆర్అండ్ఆర్ సైటులో తుమ్మలు తొలగించండి

### -జీఎం సుధాకర్ రావుకు సర్పంచ్ వినతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి ఆర్జీ-3 డివిజన్ రత్నాపూర్ గ్రామ పరిధిలోని ఏర్పాటుచేసిన ఆర్అండ్ఆర్ సైట్ లో తుమ్మలు తొలగించాలని ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు కు శుక్రవారం సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు వినతి పత్రం అందించారు. ఓసీపీ-2 విస్తరణలో భాగంగా పాత, కొత్త ఆర్అండ్ఆర్ సైట్ లో సుమారు వెయ్యికి పైగా ఇంటి స్థలాలు ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు. కాగా ఇందులో భారీగా తుమ్మ పొదలు, పిచ్చి మొక్కలు పెరిగాయని, దీంతో విష కీటకాలు దోమలు పెరగడం జరిగిందని ఆమె తెలిపారు. పందులు, కుక్కలు ఇతర జంతువులు ఇక్కడ వనవాసం చేస్తున్నాయని తెలిపారు. ఈ ఇబ్బందులు తొలగాలంటే, నివాసానికి ఉపయోగకరంగా మారాలంటే తుమ్మలు తొలగించాలని ఆమె కోరారు. దీనికి జీఎం నరేంద్ర సుధాకర్ రావు . సానుకూలంగా స్పందించారు.

## బైండోవర్ నిబంధలను ఉల్లంఘన చేసిన వ్యక్తికి రూ.20వేల జరిమానా

**సూర్య సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి సంబంధించిన షేక్ ఖలీమ్ బైండోవర్ నిబంధలను ఉల్లంఘించినందుకు రూ.20 వేల జరిమానా విధించడం జరిగిందని రామగిరి ఎస్సై కటికే రవి ప్రసాద్ తెలిపారు. ఎస్ఐ కటికే రవి ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం సింగరేణి సంస్థకు సంబంధించిన ఐరన్ స్క్రాప్ లను షేక్ ఖలీమ్ దొంగతనాలు చేయగా అతనిపై కేసులు నమోదు చేసి షీట్ ఓపెన్ చేయడం జరిగిందని, అంతేకాకుండా అతనిని సత్ప్రవర్తన కొరకు కొన్ని నెలల క్రితం రామగిరి మండల తహసీల్దార్ బి. రామచంద్ర రావు ముందు బైండోవర్ చేయడం జరిగిందని తెలిపారు. కానీ షేక్ ఖలీమ్ అతని ప్రవర్తన మార్చుకోకుండా తిరిగి మరల సింగరేణి సంస్థలో ఐరన్ స్క్రాప్ ఈ నెల 19వ తేదీ రోజున దొంగతనం చేయగా అతనిపై ఈనెల 20వ తేదీన కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అంతే కాకుండా బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించడంతో రామగిరి మండల తహసీల్దార్ బి. రామచంద్ర రావు ముందు బైండోవర్ చేసి రూ.20వేల జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. వెంటనే రూ.20 వేలు జరిమానా షేక్ ఖలీమ్ చెల్లించడం జరిగిందని తెలిపారు. కావున సత్ప్రవర్తన కొరకు బైండ్ ఓవర్ అయిన వ్యక్తులు బైండోవర్ నిబంధనలు ఉల్లంఘిస్తే వారిపై తప్పకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రామగిరి ఎస్సై కటికే రవి ప్రసాద్ తెలిపారు

# ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెల్లేల చర్యలు

## - మేయర్ యాదగిరి సునీల్ రావు - బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఎన్నికల షేడ్యుల్ ప్రకటన అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెల్లే విధంగా ప్రచార కార్యక్రమాలను రూపొందించాలని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు పార్టీ ముఖ్య నాయకులకు సూచించారు. మంత్రి గంగుల కమలాకర్ ఆదేశాల మేరకు శుక్రవారం రోజు కరీంనగర్ లోని మంత్రి మీసేవ కార్యాలయంలో కరీంనగర్ నగరం, కొత్తపల్లి మండలాల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశం జరిగింది. మేయర్ యాదగిరి సునీల్ రావు అద్యక్షతన, బీఆర్ఎస్ పార్టీ నగర అద్యక్షులు చల్ల హరిశంకర్ సమక్షంలో పార్టీ ముఖ్య నాయకులతో కలిసి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెల్లడం, ఎన్నికల ప్రచార కార్యక్రమాల నిర్వహాకులు పై పార్టీ సూదీర్ఘంగా చర్చించారు. సమావేశంలో వారి సలహాలు, సూచనలను స్వీకరించి... బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో చేయబోయే ప్రచార కార్యక్రమాల రూపకల్పన పై సమావేశంలో చర్చించి...తగిన నిర్ణయాలు తీసుకున్నారు. ప్రభుత్వం చేసిన సంక్షేమ కార్యక్రమాలు మల్లీ బీఆర్ఎస్ పార్టీని గెలిపించేందుకు దోహదపడుతాయన్నారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెల్లి... ప్రజల దీవెనలతో మంత్రి గంగుల కమలాకర్ ను 4 వ సారి బారీ మెజారిటీతో గెలిపిస్తామని స్పష్టం చేశారు. ముఖ్య నాయకుల సమావేశంలో, కరీంనగర్ నగరం, కొత్తపల్లి మండలాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్యాం సుందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, గ్రంథాలయం చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్, ఎంపీపీలు పిల్లి శ్రీలత మహేష్, లక్ష్మయ్య, పార్టీ సీనియర్ నాయకులు జమీల్ హైమద్, వాసాల రమేష్, పార్టీ ముఖ్య నాయకులు సర్వర్, సాజీద్ పాషా, జువ్వాడి రాజేశ్వర్ రావు, సంపత్ రావు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# డాక్టరేట్ పొందిన మార్కెట్ కమిటీ చైర్మన్ కు సన్మానం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

హైదరాబాద్ హెచ్ ఏసియూ నివర్సిటిలో సామా జిక సేవా రంగంలో భాగంగా డాక్టరే ట్ పొందిన సందర్భ ంగా కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేని మధుకు కరీంనగర్ జిల్లా ముదిరాజ్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు గోపాలరావు పేట మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి తిరుపతి ముదిరాజ్, తెలంగాణ మత్స్య సహకార సంఘాల కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మాల కనుకయ్య ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు పెసరు కుమారస్వామి ముదిరాజ్,జిల్లా నాయకులు శ్రీనివాస్ నగర్ ఎంపిటిసి ఏరవణ వేణి రామాంజనేయులు ముదిరాజ్,మానకొండూరు నియోజకవర్గం ఇన్చార్జి కీసరి సదానంద ముదిరాజ్, గౌరవ అధ్యక్షులు నెల్లి శంకర్ ముదిరాజ్, మానకొండూరు మండల అధ్యక్షులు బోయిని వెంకటేష్ ముదిరాజ్,మానకొండూరు ఎంపీటీసీ పిట్టల కవిత మధు ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీకి గుడ్‌బై చెప్పనున్న మాజీ ఎమ్మెల్యే 'సోమారపు'?

## - సొంతగూటికి చేరే ఆలోచన!

**సూర్య-గోదావరిఖని:**



రామగుండం రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న మాజీ ఎమ్మెల్యే, మాజీ ఆర్టీసీ చైర్మన్ సుమార్పు సత్యనారాయణ బీజేపీ పార్టీకి గుడ్‌బై చెప్పే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే 1998 లో కాంగ్రెస్ పార్టీ నుండి రాజకీయాల్లోకి అరంగేట్రం చేసిన సత్యనారాయణ రామగుండం మున్సిపాలిటీకి మొదటిసారి జరిగిన ఎన్నికల్లో ప్రజలచేత మున్సిపల్ చైర్మన్ గా ఎన్నుకోబడ్డారు. ఆ తర్వాత అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీలో చేరి రామగుండం మున్సిపల్ పరిధిలోని ప్రజలకు రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, విధి దీపాలు ఏర్పాటుచేసి తనకంటూ ఒక సుస్థిర స్థానాన్ని ప్రజల్లో సంపాదించుకున్నారు. ఆ తర్వాత నియోజకవర్గాల పునర్విభజన లో ఎస్సీ రిజర్వుడ్ గా ఉన్న మేడారం అసెంబ్లీ నియోజకవర్గం కాస్త రామగుండం జనరల్ నియోజకవర్గం మారడంతో 2009లో జరిగిన ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా సత్యనారాయణ ఎమ్మెల్యేగా పోటీచేసి గెలుపొందారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడంతో ఆ పార్టీలో అసోసియేట్ సభ్యుడిగా కొనసాగిన సత్యనారాయణ తెలంగాణ ఉద్యమం ఉగ్రరూపం దాల్చడంతో తెలంగాణ రాష్ట్ర సమితిలో చేరారు. ఆ తర్వాత 2014లో జరిగిన ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొందినప్పటికీ, 2018లో జరిగిన ముందస్తు ఎన్నికల్లో ఓటమిని చవిచూశారు. ఆ తర్వాత టిఆర్ఎస్ పార్టీలో ఇమడలేక కాషాయం తీర్థం పుచ్చుకున్న సోమారపు సత్యనారాయణ ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండడంతో బిజెపి పార్టీ నుండి బయటకు వచ్చేందుకు సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సత్యనారాయణ అడుగులు వేస్తున్నట్లు పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే బిజెపి పార్టీ వీడిన తర్వాత సత్యనారాయణ ఇండి పెండెంట్గా బరిలోకి దిగుతారా లేక తన మాతృ పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తారా అనే దానిపై నియోజకవర్గంలో భారీగా చర్చ జరుగుతోంది. రెండు మూడు రోజుల్లో సత్యనారాయణ పార్టీ వీడడం, కాంగ్రెస్ పార్టీలో చేరడం పై క్లారిటీ వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# మత కలహాలు సృష్టించేందుకు కుట్ర పన్నారని కమీషనర్ కు ఫిర్యాదు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ నివాసం, కార్యాలయంపై మజ్లిస్ గూండాలు ఉద్దేశపూర్వకంగా అలజడి సృష్టిస్తూ మత కలహాలు సృష్టించేందుకు కుట్ర పన్నారని పార్టీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు ఆరోపించారు. దేశ ద్రోహ నినాదాలు చేస్తూ అసభ్య పదజాలంతో దూషిస్తూ రెచ్చగొట్టేందుకు యత్నించారని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రవీణ్ రావు ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు శుక్రవారం నగర పోలీస్ కమిషనర్ సుబ్బారాయుడుకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం మధ్యాహ్నం ఎంఐఎం గూండాలు దేశ వ్యతిరేక నినాదాలు చేస్తూ అసభ్య పదజాలంతో దూషిస్తూ ఎంపీ కార్యాలయ గేటును తన్ని మతకల హాలు సృష్టించేందుకు యత్నించారని కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు ఆరోపించారు.ఇదంతా ఉద్దేశపూర్వకంగా జరిగి న కుట్ర. చట్ట ప్రకారం ఎంఐఎం గూండాలపై వ్యవహరించి ఇలాంటి మళ్లీ పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోండిఅని ఫిర్యాదులో పేర్కొన్నారు.

# ఈవియం గోడౌన్ ను పరిశీలించిన కలెక్టర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ డా. బి. గోపి ఈవిఎం గోడౌన్ ను పరిశీలించారు.శుక్రవారం కలెక్టర్ ఈవిఎమ్ గోడౌన్ సందర్శించి ఈ వి ఎమ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవిఎం గోడౌన్ లను మరియు స్ట్రాంగ్ రూమును ప్రతి మూడు నెలలకు ఒక్కసారి పరిశీలించడం జరుగుతుందని అందులో భాగంగా ఈ రోజు కూడ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం గోడౌన్ పరిసరాలను పరిశీలించి పలు విషయాలను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్ డి ఓ క్. మహేశ్వర్, ఏ ఓ సుధాకర్ వివిద రాజకీయ పార్టీల ప్రతినిధులు బీఎస్పీ గాలి అనిల్ కుమార్, బిజెపి నాంపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ మడుపు మోహనా చారి, యంఐయం బర్కత్ అలీ, బి ఆర్ ఎస్ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, టిడిపి కళ్యాణపు ఆగయ్య,ఎలక్షన్స్ డిటి తహసీన్ తదితరులు పాల్గోన్నారు.



# రాయికల్ ఎస్సై పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు.

## – అట్రాసిటీ కేసు నమోదు చేయాలని దళిత సంఘాల డిమాండ్

## – తాను ఎవరిని తిట్టలేదని ఎస్సై వివరణ

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని అల్లిపూర్ గ్రామంలో జరిగిన వినాయక నిమజ్జన కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది.ఇదే నేపథ్యంలో రాయికల్ మండలంలోని అల్లిపూర్ గ్రామానికి చెందిన దళిత (మాల) సంఘ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి రాయికల్ ఎస్సై ని విధుల నుండి సస్పెండ్ చేయాలని,అట్రాసిటీ కేసు నమోదు చేయాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ గ్రామంలో ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం జరుపుకుంటున్న నేపథ్యంలో రాయికల్ ఎస్సై తన సిబ్బందితో వచ్చి గ్రామానికి చెందిన దళిత యువకులు బత్తుల వెంకటేష్, బొంతల ఉదయ్,బత్తుల రమేష్,కూనమల్ల గంగరాజం అను వారిని నానా బూతులు తిట్టి, అసభ్య పదజాలంతో దూషించి ఇస్తారాజ్యంగా కొట్టి తీవ్రంగా గాయపరిచారని,దీంతో బత్తుల వెంకటేష్ కాలు విరిగి, ఆస్పత్రిలో తీవ్ర అనారోగ్యం పాలయ్యా డు అని అన్నారు.శాంతియుతంగా గణేష్ నిమజ్జనం చేసుకుంటున్న తమ గ్రామ యువకు లపై అకారణంగా దాడి చేసిన ఎస్ఐని విధుల నుండి తొలగించి,అట్రాసిటీ కేసు నమోదు చేయాలని స్థానిక రాయికల్ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ కి ఫిర్యాదు చేసినట్లు నాయకులు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామానికి చెందిన 100 మంది దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.ఇట్టి విషయమై రాయికల్ ఎస్సై అజయ్ ని వివరణ కోరగా తాను ఎవరిని అసభ్య పదజాలంతో తిట్టలేదని,ఎవరి పై దాడి చేయలేదని,తనకు అన్ని కులాలు సమానమే నని, అందరిని గౌరవిస్తానని ఆయన తెలిపారు. నిమజ్జన కార్యక్రమం సాయంత్రం నుండి మొదలుకొని తెల్లవారి ఉదయం వరకు నిర్వహి ంచడంతో,త్వరగా నిమజ్జన కార్యక్రమం ముగించు కోవాలని చెప్పానే తప్ప,తాను ఎవరిని కొట్టలేదని, తిట్టలేదని,గ్రామంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తమ శాఖపరమైన విధులు నిర్వహించామని ఎస్సై తెలిపారు.

# రుణాలు చెల్లించి సహకార సంఘం అభివృద్ధికి కృషి చేయాలి

## సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి

సూర్య చిగురు మామిడి...

చిగురుమామిడి మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీ రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సహకార సంఘం అభివృద్ధికి కృషి చేయాలని సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి తెలిపారు. శుక్రవారం మండల సింగిల్విండో ఆధ్వర్యంలో అర్ధ వార్షిక మహాసభ చైర్మన్ వెంకటరమణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.గత యాసంగి సీజన్ ల్లో 1,78,522.80క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు చైర్మన్ తెలిపారు.సంఘంలో మొత్తం 459మంది సభ్యులకు గాను 2కోట్ల 88లక్షల 46వేల రూపాయలు ఋణమాఫీకి అర్హులై ఉండగా వీరిలో 330మంది సభ్యులకు గాను 1కోటి 95లక్షల 39వేయిల రూపాయలు ఋణమాఫీ వచ్చిందన్నారు.ఇంకా 129మంది సభ్యులకు గాను 93లక్షల 7వేల రూపాయలు ఋణమాఫీ రావలసి ఉందన్నారు. సంఘ



సభ్యులకు దాదాపుగా 7కోట్ల రూపాయలను క్రాప్ లోన్ తోపాటు 2కోట్ల దీర్ఘ కాలిక రుణాలను,61లక్షల రూపాయల కర్షక మిత్రలోన్ ద్వారా రైతులకు ఇవ్వడం జరిగిందన్నారు. ఎరువుల వ్యాపారం చిగురుమామిడి, ఇందుర్తి,రేకొండ సెంటర్ ల ద్వారా 11,870యూరియ బస్తాలను, 534.15 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందించడం జరిగిందన్నారు.రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధికి కృషి చేయాలని సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణ రెడ్డి కోరారు. రైతులు కోళ్ల పరిశ్రమగాని,ఇతర వ్యాపారాలకుగాని రుణాలు తీసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు.సంఘ ఋణాలు సకాలంలో చెల్లించి సంఘ అభివృద్ధికి తోడ్పడగలరని అధ్యక్షులు తెలిపారు.ప్రస్తుతం సంఘం లాభాల్లో ఉన్న దృష్ట్యా రైతులందరికీ ఉపయోగ పడే విధంగా గోదాం నిర్మాణము కోసం స్థల సేకరణకు తీర్మానం చేయడం జరిగిందన్నారు. హుస్నాబాద్ శాసనసభ్యులు సతీష్ కుమార్ సహకారంతో సంఘాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఇదే స్ఫూర్తితో, పాలకవర్గ సహాయంతో సంఘ సభ్యులు, రైతులు మండల పరిదిలోని ప్రజాప్రతినిధుల సహకారంతో సంఘంను అభివృద్ధి భాటలో నడిపిస్తామని సంఘ అధ్యక్షులు జంగ వెంకట రమణారెడ్డి అర్ధవార్షిక సభకు తెలియజేసినారు.ఈ సమావేశంలో సంఘ ఉపాధ్యక్షులు కరివేద మహేందర్ రెడ్డి,సంఘ డైరెక్టర్లు చాడ శ్రీధర్ రెడ్డి, మాచమల్ల లక్ష్మి, అందే స్వామి, పోతరవేని శ్రీనివాస్ యాదవ్, కూతురు రవీందర్ రెడ్డి, తాళ్లపల్లి తిరుపతి, పెరాల లక్ష్మి, రైతు బంధు సమితి జిల్లా కమిటీ సభ్యులు సాంబారి కొమురయ్య, కేడీసీసీ మేనేజర్ అనిత, సొసైటీ సీఈఓ నర్సయ్య, సంఘ సభ్యులు,రైతులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులో పనిచేస్తున్న కార్మికుల పెండింగ్ జీతాలు ఇవ్వాలి

సూర్య కరీంనగర్ టౌన్



ప్రభుత్వాసుపత్రి వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ (TUCC అనుబంధం) ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లాలో ప్రభుత్వ ప్రధాన హాస్పిటల్ పరిధిలోని పనిచేస్తున్న కాంట్రాక్ట్, శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ కార్మికుల పెండింగ్ లో ఉన్న జీతాలు ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని ఆస్పత్రి ఆర్ ఎం ఓ జ్యోతికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది.ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ కోఆర్డినేషన్ సెంటర్ టియుసీసీ జాతీయ కమిటీ సభ్యులు బండారి శేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులకు రెండు నెలలు పెండింగ్ జీతాలు ఇవ్వాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అక్టోబర్ 5నా హాస్పటల్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ తీసి ధర్నా చేస్తామని హెచ్చరించారు. పెండింగ్ జీతాలు ఇవ్వాలని ఏజిల్ సంస్థ యాజమాన్యం శ్యామ్ సుందర్ గారితో ఫోన్ లో మాట్లాడితే మాకు గత నాలుగు నెలలుగా బడ్జెట్ రావడం లేదని, బడ్జెట్ రాకున్నా అగ్రిమెంట్ ప్రకారం మూడు నెలలు వరకు పెండింగ్ లేకుండా కార్మికుల జీతాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ఇస్తానే ఇస్తాము పెండింగ్ జీతాలు ఇవ్వగలుగుతామని లేదంటే ఇవ్వలేమని తేల్చారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే బడ్జెట్ విడుదల చేయాలని, బడ్జెట్ తో సంబంధం లేకుండా కార్మికుల జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులు రెగ్యులర్ గా డ్యూటీ కి వచ్చిన కార్మికుల జీతాలు కట్ చేసి తక్కువగా వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల అటెండన్స్ పై విచారణ జరిపి కార్మికులకు న్యాయం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే. బద్రి నేత, ఆస్పత్రి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అరుణ్, కార్యదర్శి కళావతి, ఉపాధ్యక్షులు అంజలి, 10 ఆసుపత్రి నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు పారమిత విద్యార్థి ఎంపిక,

సూర్య,కరీంనగర్ రూరల్

ఈ నెల 30 నుండి అక్టోబర్ 2 వరకు జగిత్యాలలో తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో జరగనున్న సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి తైక్వాండో పోటిలకు స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 4వ తరగతి విద్యార్థి రాచకొండ హవీష్ రాఘవ్ ఎంపికయ్యాడని పాఠశాల చైర్మన్ డా. ప్రసాదరావు తెలిపారు.రాష్ట్రస్థాయి తైక్వాండో పోటిలకు ఎంపికైన రాచకొండ హవీష్ రాఘవ్ ను శుక్రవారం చైర్మన్ డాఎ ఇ ప్రసాదరావు అభినందించారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్లు ప్రసూన,అనూకర్ రావు, రాకేష్, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహతా, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ , సమన్వయకర్తలు రాము,రబీంద్ర పాత్రో,హరిప్రియ,సరిత పి.ఇ.టి. లు గోలి సుధాకర్,సరిగోమ్ముల రాజు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి ప్రవేశ పరీక్ష అర్హత సాధించిన సైనిక్ స్కూల్ విద్యార్థి

సూర్య చొప్పదండి



సాంఘీక సంక్షేమ గురుకుల సైనిక పాఠశాల, కళాశాల విద్యార్థి మల్యాల ప్రణయ్ జాతీయ స్థాయి ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించి ఎస్ ఎస్ బి ఇంటర్వ్యూ కు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సి హెచ్. లచ్చయ్య తెలిపారు. చొప్పదండి మండలం కొలిమికుంట గ్రామానికి చెందిన మల్యాల ప్రణయ్ ది వ్యవసాయ కుటుంబం కాగా యుపిఎస్సి ప్రతిష్టాత్మకంగా సెప్టెంబర్ లో నిర్వహించిన ఎన్డిఏ జాతీయ స్థాయి ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఉతీర్ణత సాధించి జనవరి లో జరిగే ఎస్ఎస్బి ఇంటర్వ్యూస్ కి ఎంపిక అయ్యాడు.కాగా 2018 లో ఏర్పడినటువంటి సైనిక పాఠశాలలో ఇప్పటివరకు 24 మంది విద్యార్థులు ఎన్డిఏ పరీక్షలో అర్హత సాధించి ఎస్ఎస్బి ఇంటర్వ్యూకు ఎంపిక అయ్యారు.అందులో ఇద్దరు విద్యార్థులు పి.అశోక్ సాయి, ఏ. ఉమాకాంత్ లు ఎస్ఎస్బి ఇంటర్వ్యూ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి భారత దేశ వైమానిక ధళానికి ఎంపికై కమిషన్డ్ ఆఫీసర్స్ గా విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఎస్ఎస్బి ఇంటర్వ్యూ కు పన్నెండవ తరగతి విద్యార్థి మల్యాల ప్రణయ్ ఎంపిక కావడం పట్ల సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థల సెక్రటరీ డాక్టర్.ఈ. నవీన్ నికోలస్ హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థిని అభినందించారు.విద్యార్థుల విజయానికి కృషి చేస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ సి.హెచ్. లచ్చయ్య, ఎన్డిఏ అధ్యాపక బృందాన్ని కళాశాల సిబ్బంది లను సెక్రటరీ అభినందించారు.

## రాష్ట్రంలో మొదటి స్థానంలో కరీంనగర్ గ్రంథాలయాన్ని తీర్చిదిద్దినం

### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

రాష్ట్రంలో కరీంనగర్ గ్రంథాలయాన్ని మొదటి స్థానంలో తీర్చిదిద్దినామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ అన్నారు. కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించి ఒక సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా ఈ సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై పత్రికా సమావేశం ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా ఆయన మంత్రి గంగుల కమలాకర్ ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ చేశారు.ఇప్పటివరకు సహకరించిన అధికారులకు, మీడియా మిత్రులకు, బీ ఆర్ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ చేశారు.ఈ సందర్భంగా గ్రంథాలయ కార్యదర్శి అనిశెట్టి సరిత, సిబ్బంది కేక్ కట్ చేపించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు.పిల్లలు అందరితో ఈ సంవత్సరం చేసిన పనులపై ఇక ముందు చేయాల్సిన పనులపై చర్చించి స్వీట్లు పంచి పెట్టారు.సంవత్సర అభివృద్ధి పై నివేదికను విడుదల చేశారు.





## ఇల్లందకుంటలో స్వచ్ఛ సర్వేక్షన్

సూర్య ఇల్లందకుంట:

ఇల్లందకుంట గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ కంకణాల శ్రీలత సురేందర్ రెడ్డి ఎంపీడీవో శంకర్ ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రతిరోజు ఏదో ఒక ప్రాంతాన్ని ఎంచుకొని పాత దేవాలయాలు విద్యాలయాలు రోడ్లు పరిసర ప్రాంతాలలో శుభ్రత పరిశుభ్రత కార్యక్రమం నిర్వహిస్తున్నామని అందులో భాగంగా ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం రమాదేవి గ్రామ కార్యదర్శి అంకుస్ మహిళ సంఘాల మహిళలు గ్రామపంచాయతీ సిబ్బంది దేవాలయ సిబ్బంది రాజయ్య మోహన్ పాల్గొన్నారు

## ఆశా వర్కర్లకు మద్దతు పలికిన సిపిఐ నాయకులు

సూర్య గన్నేరువరం



గన్నేరువరం మండల కేంద్రంలో ఆశా వర్కర్లు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు సంపూర్ణ మద్దతు తెలపడం జరిగింది. వారు మాట్లాడుతూ పెంచిన జీతాలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కనీస పనికి కనీస వేతనం ఇవ్వాలని ఆశలకు పని భారం తగ్గించాలి .కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలావెన్స్ నెలకు వెయ్యి చొప్పున పాదారునెలల బకాయి డబ్బులు వెంటనే చెల్లించాలి పారితోషికం లేని అదనపు పనులు ఆశలతో చేయించకూడదుఅని 32రకాల రిజిస్టర్స్ ను వెంటనే ప్రింట్ చేసి ప్రభుత్వం సప్లై చేయాలి అని అన్నారు .ప్రసూతి సెలవులు పైన సర్క్యులర్ జారీ చేయాలి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశలకుఇస్తున్న పారితోషికాలను 18,000 పెం చి ఫిక్స్ వేతనం నిర్ణయించాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం తహిసల్దార్ ఆఫిస్ లో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల కార్యదర్శి కాంతల అంజిరెడ్డి,సహాయ కార్యదర్శి చొక్కల శ్రీశైలం, మండల నాయకులు కూన మల్లయ్య, శ్రీనివాస్, సాగర్ రెడ్డి, ఆశ వర్కర్ల సంఘం అధ్యక్షులు రజియా, జి మంజుల ,ఎన్ పుష్పలత, బి సునీత, పి శ్యామల, ఎస్ లావణ్య ,డి రేణుక, కే సుజాత ,కవిత, రేణుక ,విజయలక్ష్మి ,మంగ ప,ద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ పంట సాగు పై అవగాహన

సూర్య ఇల్లందకుంట



ఇల్లందకుంట రైతు వేదికలో గురువారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ ఫామ్ పంట సాగుపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు మాట్లాడు తూ ఆయిల్ ఫామ్ పంట సాగు రైతులకు అధిక దిగుబడిని ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ పంట సాగుకు సబ్సిడీని కూడా కల్పిస్తుందని అన్నారు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కంకణాల శ్రీలత సురేందర్ రెడ్డి ఇల్లందకుంట సొసైటీ వైస్ చైర్మన్ కందాల కొమురెల్లి ఏఈఓ తిరుపతి రైతులు తదితరులు పాల్గొన్నారు

## పారిశుద్ధ కార్మికులకు వైద్య పరీక్షలు

సూర్య ఇల్లందకుంట:



ఇల్లందకుంట ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ వి తులసి దాస్ ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్మికు లకు వైద్య పరీక్షలు నిర్వహిం చారు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని 18 గ్రామాలలోని కార్మికులకు ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించి మందులు పంపిణీ చేశారు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల పరీక్షలు ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కంకణాల శ్రీలత సురేందర్ రెడ్డి ఎంపీ డి వో శంకర్ జిల్లా స్వచ్ఛభారత్ మిషన్ కోఆర్డినేటర్ కిషన్ స్వామి ఎంపీ ఓ వెంకటేశ్వర్లు హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి సిహెచ్ఓ వి శ్యామల హెచ్ఆర్ అనిత ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.